హరీశ్‌రావును కలిసిన బీఆర్ఎస్ నాయకుడు

హరీశ్‌రావుకు పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న సీఎల్ శ్రీనివాస్‌యాదవ్

కడ్తాల్, ఏప్రిల్ 9 : మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, తలకొండపల్లి మాజీ ఎంపీపీ సీఎల్. శ్రీనివాస్‌యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం ఉదయం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో శ్రీనివాస్‌యాదవ్ కలిసి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసిన జడ్పీటీసీ దాస్‌గౌడ్

అబ్దుల్లాపూర్‌మెట్, ఏప్రిల్ 9 : ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని జడ్పీటీసీ బింగి దాస్‌గౌడ్, బండరావిరాల మాజీ సర్పంచ్ కవాడి శ్రీనివాస్‌రెడ్డి, చిన్న రావిరాల సీనియర్ కాంగ్రెస్ నాయకుడు లింగారెడ్డి మంగళవారం ఆయన నివాసంలో కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

సురంగల్‌లో ఇఫ్తార్ విందు

మొయినాబాద్, ఏప్రిల్ 9:మండల పరిధిలోని సురంగల్ గ్రామంలో మాజీ వార్డు సభ్యుడు గడ్డం వెంకట్‌రెడ్డి గ్రామంలోని మసీదులో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. అన్ని మతాలను గౌరవించుకోవాలన్నారు. కార్యక్రమంలో కొంగరి నర్సింహారెడ్డి, నిర్దుల కృష్ణారెడ్డి, బేగరి రాజు, ఎండీ షఫీ, ఎండీ ఆజం, ఎండీ అమీర్, ఎండీ హైమద్, ఎండీ అతీక్ పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవం

ఆమనగల్లు, ఏప్రిల్ 9 : ఎన్ఎస్‌యూఐ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో ఎన్ఎస్‌యూఐ కల్వకుర్తి నియోజకవర్గ జనరల్ సెక్రటరీ మహ్మద్ ఫిరోజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులచే కలిసి కేక్ కట్ చేశారు.

మొయినాబాద్‌లోని సురంగల్ గ్రామంలో పంచాంగ శ్రవణం చదువుతున్న పండితుడు

ఇబ్రహీంపట్నంరూరల్ : పోల్కంపల్లిలో ఉగాది పచ్చడి అందజేస్తున్న ఐద్వా మండల అధ్యక్షురాలు మున్నీ తదితరులు

షడ్రుచుల సమ్మేళనం

- ఘనంగా తెలుగు నూతన సంవత్సరం
- ఇల్లు, ఆలయాలను శుభ్రం చేసి తోరణాలతో అలంకరణ
- పంచాంగం వినిపించిన పండితులు

కడ్తాల్ : మైసిగండి మైసమ్మతల్లి సన్నిధిలో భక్తులు

షాబాద్, ఏప్రిల్ 9: చేవెళ్ల నియోజకవర్గంలో ఉగాది పండుగను ప్రజలు వైభవంగా జరుపుకొన్నారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలోని షాబాద్, చేవెళ్ల, మొయినాబాద్, శంకర్‌పల్లి మండలాల్లోని ఆయా గ్రామాల్లోని హనుమాన్ దేవాలయాల్లో వేదపండితుల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. ప్రజలు కొత్త బట్టలు ధరించి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కొత్త ఏడాది శ్రీ క్రోధి నామ సంవత్సరంలో ప్రజల రాశిఫలాలను వేదపండితులు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం : తెలుగు నూతన సంవత్సరం క్రోధి నామ సంవత్సరం (ఉగాది) పండుగను ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం ఇండ్లల్లో పచ్చడి ఏర్పాటు చేయటంతో పాటు తెలుగు ప్రజలు ఎంతో ప్రేమగా చేసుకునే నేతిబొబ్బట్లను చేసి దేవునికి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం ఆయా గ్రామాల్లోని ప్రధాన ఆలయాల్లో పూజారులు పంచాంగం చదివి ప్రజలకు వివరించారు. ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలాలతో పాటు ఇబ్రహీంపట్నం, తుర్కయాంజాల్, ఆదిబట్ల, పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీల్లో ఉగాది పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు.

ఇబ్రహీంపట్నంరూరల్ : ఉగాది పర్వదినం సందర్భంగా భక్తులు ప్రతి ఇంట్లో భక్తిశ్రద్ధలతో ఉగాది పండుగను చేసుకున్నారు. పండుగ సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామంలో ఐద్వా మండల అధ్యక్షురాలు మున్నీ ఆధ్వర్యంలో గ్రామప్రజలకు ఉగాది పచ్చడిని తయారు చేసి అందించారు. నూతన సంవత్సరంలో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పలువురు ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నేతలు ఆకాంక్షించారు.



షాబాద్ : కుమ్మరిగూడ హనుమాన్ దేవాలయంలో పంచాంగ శ్రవణం ..

షాద్‌నగర్‌టౌన్ : హిందూ సాంప్రదాయాల్లో ప్రముఖ పర్వదినమైన తెలుగు ప్రారంభ సంవత్సర ఉగాదిని ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. శ్రీ శోభకృత్ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ శ్రీ క్రోధి నామ సంవత్సరానికి స్వాగతం పలికారు. తెల్లవారుజాము నుంచే తమ నివాసాలను పరిశుభ్రం చేసుకుని మామిడి, వేప కొమ్మలతో ప్రత్యేకంగా అలంకరించుకున్నారు. దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

షాద్‌నగర్‌రూరల్ : ఫరూఖ్‌నగర్ మండలంలోని



మంచాల : ఆరుట్లలోని దేవాలయంలో పంచంగాన్ని వింటున్న ప్రజలు

గ్రామాల్లో ఉగాది పర్వదినాన్ని జరుపుకొన్నారు. ఇంటిని శుభ్రం చేసి గుమ్మాలకు పచ్చని మామిడి తోరణాలు, వేప ఆకులతో అలంకరించారు. పండితులతో పంచాంగం చదివించారు.

కడ్తాల్ : ఉగాది పండుగను ఘనంగా జరుపుకొన్నారు. ఉదయం ఆలయాల్లో పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో గ్రామ ప్రధాన పురోహితుడు మెళ్లూరి వెంకటేశ్వరశర్మ పంచాంగ శ్రవణం నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో ఉగాది పచ్చడిని అందజేశారు. మైసిగండి మైసమ్మతల్లి ఆలయంలో అమ్మవారికి క్షీరాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఐ లక్ష్మారెడ్డి

చేవెళ్లటౌన్, ఏప్రిల్ 9: మండే ఎండల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతాయని సీఐ లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదుట శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మట్టి కుండలో చల్లటి నీటిని తాగడంతో ఎన్నో విధాలా ఆరోగ్య లాభాలున్నాయని తెలిపారు. కార్యక్రమంలో చేవెళ్ల ఎస్ఐ ప్రదీప్‌కుమార్, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

చంద్రరాజేశ్వర్‌రావుకు ఘన నివాళి

రావినారాయణరెడ్డి కాలనీలో నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

పెద్దఅంబర్‌పేట, ఏప్రిల్ 9: మున్సిపాలిటీ పరిధి కుంట్లూరు రావినారాయణరెడ్డి కాలనీలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం కామ్రేడ్ చంద్ర రాజేశ్వర్‌రావు వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రాచారి, రాష్ట్ర సమితి సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ.. ఆస్తిని పేదలకు రాసిచ్చి చివరి వరకు పేదరిక నిర్మూలన, సమసమాజ స్థాపన కోసం, దోపిడీ లేని వ్యవస్థ కోసం ఉద్యమించిన మహా మనిషి కామ్రేడ్ చంద్ర రాజేశ్వర్‌రావు అని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, పార్టీ నాయకులు అజ్మీర్ హరిసింగ్‌నాయక్, వట్టి నవనీత, కాటి అరుణ, చిలుకూరి పుల్లయ్య, దేవమ్మ, శోభన్, వినోద్, యాదగిరి, రాఘవేంద్ర, రాజు, శివ, భాను, భాస్కర్, కవిత, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ దేవాలయ కమిటీ ఎన్నిక

నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న గ్రామస్తులు

యాచారం, ఏప్రిల్ 9 : మండలంలోని నక్కర్త గ్రామంలో హనుమాన్ దేవాలయ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా కలకొండ బీరప్ప, వైస్ చైర్మన్‌గా జమ్మ గుండాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని చైర్మన్ అన్నారు. ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఏవీజీ ఫౌండేషన్ చైర్మన్ ఆడాల గణేశ్, భక్తులు పాల్గొన్నారు.

మంత్రి వెంకట్‌రెడ్డిని కలిసిన మున్సిపల్ చైర్మన్

ఆదిబట్ల, ఏప్రిల్ 9 : ఆదిబట్ల మున్సిపల్ అభివృద్ధికి సహకరిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హామీ ఇచ్చారని ఆదిబట్ల మున్సిపల్ చైర్మన్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మంత్రి నివాసంలో వైస్ చైర్మన్ కామండ్ల యాదగిరితో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు పల్లె గోపాల్‌గౌడ్, కౌన్సిలర్ హరిదాస్, నాయకులు మర్రి రాంరెడ్డి, కమలాకర్‌రెడ్డి, జమ్మ రాజు పాల్గొన్నారు.

సేవాలాల్ మార్గం ఆచరణీయం

ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

కొత్తూరు, ఏప్రిల్ 9: గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మార్గం ఆచరణీయం అని మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. మండల పరిధిలోని ఇమ్మ్లోనర్వలో సేవాలాల్ ఆలయ వార్షికోత్సవంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గిరిజనుల అభ్యన్నతి కోసం సేవాలాల్ ఎంతో పాటుపడ్డారని వివరించారు. వార్షికోత్సవంలో లంబాడాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వార్షికోత్సవం సందర్భంగా అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ నవీన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ, మాజీ సర్పంచ్ మిట్టు నాయక్, లావుడ్య గోపాల్‌నాయక్, శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు.

రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ

షాద్‌నగర్‌టౌన్, ఏప్రిల్ 9 : షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ నరేందర్ జన్మదినం సందర్భంగా పట్టణంలోని గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి షాద్‌నగర్ ప్రభుత్వ దవాఖానలోని రోగులకు బ్రెడ్లు, పండ్లను మంగళవారం కౌన్సిలర్లు నందీశ్వర్, శ్రీనివాస్‌గౌడ్, ప్రతాప్‌రెడ్డి రోగులకు అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌చారి, యుగేందర్, శేఖర్, నర్సింహులు, శంకర్, యాదగిరి, శ్రీనివాస్, ప్రభాకర్, రాఘవేందర్, కార్తీక్, మహమూద్, రఘు, మల్లేశ్, శ్రీకాంత్, బాలు, వంశీ, ఆదిత్య పాల్గొన్నారు.

స్వచ్ఛ వాహనాల కొనుగోలుపై విచారణ షురూ

- తక్కువ ధరకు లభించే వాహనాలను ఎక్కువ ధరకు కొనుగోలు చేసిన అధికారులు
- ఈమధ్యే రికార్డుల పరిశీలన

కొనుగోలు చేసిన వాహనాలు

తుర్కయాంజాల్, ఏప్రిల్ 9 : మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్దఎత్తున నిధులను విడుదల చేసి మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులను చేపట్టింది అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం. స్వచ్ఛ సర్వేక్షణ్-2022లో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల జాబితాలో తుర్కయాంజాల్ మున్సిపాలిటీకి అవార్డు వచ్చింది. స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులను సాధించిన మున్సిపాలిటీలకు ప్రోత్సాహకంగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.2 కోట్లను కేటాయించింది. ఈ నిధులతో స్వచ్ఛ వాహనాలను కొనుగోలు చేయాలని షరతు విధించింది. ఇదే అదునుగా భావించిన అధికారులు రూ.22 లక్షలు వెచ్చించి ఇసుజు కారు, రూ.32 లక్షలతో క్యాప్టెన్ కంపెనీకి చెందిన రెండు మినీ లోడర్లు, రూ.36 లక్షలతో మూడు టాటా ఏస్‌లు, రూ.42 లక్షలు వెచ్చించి మహీంద్ర ప్రోక్లెయినర్ కొనుగోలు చేశారు. వీటితో పాటుగా రూ.60 లక్షలు వెచ్చించి టాటా కంపెనీకి చెందిన స్వీపింగ్ మిషన్ కొనుగోలు చేశారు. స్వీపింగ్ మిషన్ ప్రారంభించిన వారం రోజుల లోపే సమస్య వచ్చి కంపెనీకి తీసుకొని వెళ్లగా అది ఇప్పటికీ తిరిగి మున్సిపాలిటీకి రాలేదు. ఈ వాహనాల నిర్వహణ మొత్తాన్ని మార్కెట్ ధర కంటే అధిక ధరకు కొనుగోలు చేశారనే ఆరోపణలు ప్రస్తుతం వినిపించాయి. దీంతో పలువురు జిల్లా కలెక్టర్, సీడీఎంఏ అధికారులకు వాహనాల కొనుగోలులో జరిగిన అవినీతిపై విచారణ జరపాలని ఫిర్యాదు చేయగా.. పుర పరిపాలన శాఖ ప్రాంతీయ సంచాలకుడు శ్రీనివాస్‌రెడ్డి విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా ఆయన ఇటీవల తుర్కయాంజాల్ మున్సిపాలిటీకి వచ్చి వాహనాలను పరిశీలించి వాహనాలకు సంబంధించి వివరాలను ప్రస్తుత కమిషనర్ సత్యనారాయణరెడ్డిని అడిగి తెలుసుకున్నారు.

మొండిగౌరెల్లిలో ముగిసిన క్రికెట్ పోటీలు

విజేతలకు బహుమతులను అందజేస్తున్న నిర్వాహకులు

యాచారం, ఏప్రిల్ 9: మండలంలోని మొండిగౌరెల్లి గ్రామంలో రెండు నెలలుగా నిర్వహించిన ఎంపీఎల్ సీజన్-4 క్రికెట్ పోటీలు మంగళవారం ముగిశాయి. విజేతలకు నిర్వాహకులు బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి నక్క మధు జట్టు, ద్వితీయ బహుమతి గొడుకొండ్ల ప్రవీణ్ జట్టుకు షీల్డ్‌తో పాటు నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కృష్ణ మాట్లాడుతూ.. క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో మొదటి బహుమతి దాత బాలకృష్ణారెడ్డి, ద్వితీయ బహుమతి దాత బండిమీది కృష్ణ, టీషర్ట్స్ దాత కొలను మల్లారెడ్డి, నక్క శ్రీనివాస్, జగదీశ్వర్, వీరబొమ్మల శ్రీనివాస్‌గుప్తా, తిరుమల్‌రెడ్డి, యాదగిరిరెడ్డి తదితరులున్నారు.

ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలగాలి

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్, నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లురవి

ఆమనగల్లు, ఏప్రిల్ 9 : పవిత్ర రంజాన్ మాసంలో ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఐక్యమత్యానికి చిహ్నమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్, కాంగ్రెస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని అహ్మద్దే హిలాల్ మసీద్‌లో మంగళవారం రాత్రి ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సర్వమత సారం ఒక్కటేనని, మానవులంతా సోదర భావంతో ఉండాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ మాజీ కో ఆర్డినేటర్ వస్పుల జంగయ్య, మండల అధ్యక్షుడు జగన్, పట్టణ అధ్యక్షుడు మానయ్య, మాజీ ఎంపీటీసీ గుర్రం కేశవులు, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు ప్రసాద్, నాయకులు మెకానిక్ బాబా, జంతుక యాదయ్య, మల్లయ్య, విజయ్, అలీం, విజయ్‌రాథోడ్, శ్రీనునాయక్, మైనార్టీలు పాల్గొన్నారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

కందుకూరు, ఏప్రిల్ 9: చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని భగవద్గీత ప్రబోధకులు శివ తెలిపారు. మండల పరిధిలోని లేమూరు గ్రామంలో భగవద్గీత భక్త బృందం ఆధ్వర్యంలో ఆరోగ్యమే మహాభాగ్యం ప్రదర్శన, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మద్యపానం, ధూమపానం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. చెడు వ్యసనాలకు వ్యతిరేఖంగా పోరాటం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు నరేందర్, జంగయ్య, బాలకృష్ణ, సురేందర్ పాల్గొన్నారు.

లేమూరు గ్రామంలో ప్రదర్శన చేస్తున్న భగవద్గీత భక్త బృందం

చేరితే ఇంటికి.. జారితే..?

గుంతలమయంగా రాజీవ్ గృహకల్ప నుంచి బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌కు వచ్చే రోడ్డు

బడంగ్‌పేట, ఏప్రిల్ 9: గుంతలు పడ్డ రోడ్డుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28,25 డివిజన్ల మధ్యన ఉన్న రోడ్డు గుంతలమయంగా మారింది. స్థానికులు పలు మార్లు రోడ్డు బాగుచేయాలని అధికారులను వేడుకున్నా పట్టించుకోవడం లేదంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌కు వంద మీటర్ల దూరంలో ఉన్నా.. స్థానిక కార్పొరేటర్లకు ఫిర్యాదు చేసినా రోడ్డు బాగు చేయడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. మున్సిపల్ కార్పొరేషన్‌కు ప్రధాన రహదారి అయినప్పటికీ ఎవరూ పట్టించుకోకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇకనైనా అధికారులు దృష్టి సారించి రాజీవ్ గృహకల్ప నుంచి బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయానికి వచ్చే రోడ్డుకు మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్డు మరమ్మతు చేయాలి

రాజీవ్ గృహకల్ప నుంచి బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌కు వచ్చే రోడ్డు అధ్వానంగా ఉంది. నిత్యం ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారుకు ఫిర్యాదులు చేశాం. ఎవరు పట్టించు కోవడం లేదు. ఓట్ల సమయంలో మాత్రం కాలనీల్లో ప్రత్యక్షమవుతారు. రోడ్ల అధ్వానంగా ఉన్నాయని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. అధికారులు స్పందించకపోతే ఈ రోడ్డుపై ఆందోళన కార్యక్రమాలు చేపడుతాం.

– విజయ్ కుమార్ రాజీవ్ గృహకల్ప మాజీ అధ్యక్షుడు